# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 21 జూన్, 2025 | పేజీలు :08


## పేదల ఆశల హరివిల్లు ఇందిరమ్మ ఇండ్లు




### ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను

# పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భూ భారతి చట్టం క్రింద జిల్లాలోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం మీద దాదాపు 15 వేల వరకు వివిధ భూ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా దరఖాస్తులను పక్కన పెడితే 10 వేల దరఖాస్తులు ఉంటాయని, రాబోయే 45 రోజుల వ్యవధిలో వీటిని పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి దరఖాస్తు పరిష్కారానికి మండలంలో తహసిల్దార్ బాధ్యత వహించాలని, ఏం దరఖాస్తు కూడా నోటిస్ (మొదటిపేజీ తరువాయి)

### పేదోడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే

# ప్రభుత్వ లక్ష్యం

హుస్నాబాద్ మార్కెట్ యార్డు చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** ఇందిరమ్మ రాజ్యమంటేనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమని హుస్నాబాద్ మార్కెట్ యార్డు చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు కడుపునిండా పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలోనూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూంలు కట్టిస్తామని మాయమాటలు చెప్పి అందమైన బెడ్‌రూంలు బొమ్మలు చూపించి ఓట్లను దండుకున్నారన్నారు. గ్రామాలలో మొదటి దశలో ఇండ్లు మంజూరు కాలేదని నిరాశ చెందవద్దని కోరారు. మంజూరైన ఇండ్ల లబ్దిదారులకు ఉచితంగా ఇసుక కూపన్లు జారీ చేస్తామని చెప్పారు. ఇండ్లు నిర్మాణం పనులు చేపట్టిన త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని, పనుల పురోగతిని బట్టి చెక్కులు అందిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పేదల గురించి ఆలోచించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మాతా, శిశు ఆసుపత్రి పనులు పూర్తి



జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**ప్రజాపక్షం / ధర్మపురి :** మాతా శిశు ఆసుపత్రిలోని మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, మాతా శిశు ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలోని 50 పడకల గదులను 100 పడకల గదులుగా మార్చిన భవనం నిర్మాణ పనులను పూర్తి కాని పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 50 పడగల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పూర్తికాని పనులు ఉన్నట్లయితే వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ధర్మపురి ఇంచార్జీ తహశీల్దార్ సుమన్, ఎంపిడివో రవీందర్, ఆర్ఎంఓ రామకృష్ణ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పథకంతో

## సొంతిటి కల సాకారం

ఎమ్మెల్సీ దండే విఠల్



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నేరవేర్చడం కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీద్వారానే సాధ్యం అవుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దంటే విఠల్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డు నెంబర్ 5,14,15,29,27 వార్డుల్లో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుపేదల సొంటింటి కల సాకారం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని తీసుకొని పేదవారి సొంత ఇంటి కల సకారాం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తేందని అన్నారు. దళారులు తరువాయి 2లో



## పేదల అభ్యున్నతికి చేయూత పింఛన్లు

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పేదల అభ్యున్నతికి చేయూత పింఛన్లు ఎంతో ఉపయోగపడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేయూత ఫించన్లపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికి పించన్లు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న వారిలో ఎవరైనా మరణించినట్లయితే,వారి కుటుంబ సభ్యులకు వెంటనే పింఛన్లను మళ్లించాల్సిందిగా సూచించారు.పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని,నిధులు విడుదలైన వెంటనే పింఛన్ల చెల్లింపులు జరగాలన్నారు.పంచాయతీ కార్యదర్శులు వార్డు అధికారులు తగిన బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (సోషల్ సెక్యూరిటీస్‌పెన్షన్స్) గోపాలరావు,ఐకెపి ఎడిసి చరణ్ దాస్,డిపిఓ శ్రీనివాస్,డిపిఎం శోభ,పంచాయతీ కార్యదర్శులు,వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులో కాకర్లపల్లి గ్రామస్తుల దరఖాస్తు

### రెడ్డి చెరువు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డికి కాకర్లపల్లి దళితులు దరఖాస్తు అందజేశారు. మంథని శివారులోని సర్వే నెంబర్ 633 అలాగే 634 లో 16 ఎకరాల రెడ్డి చెరువు ప్రభుత్వ భూములు గత 50 సంవత్సరాల క్రితం నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చిందని ఈ భూములకు పట్టాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా దళితులు న్యాయ పోరాటం చేస్తున్నారని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం పేదలకు అసైన్డ్ ప్రభుత్వ భూములను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకర్లపల్లి గ్రామ దళితుల ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను దళితులకు ఇచ్చి పట్టాలు చేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కాకర్లపల్లి గ్రామ దళితులు గుండారపు శ్రీనివాస్, మంథని రామచందర్, బూడిద మధునయ్య, గుండారపు భూమయ్య, బోసిల్లి గట్టయ్య, మంథని అశోక్, మంథని రాజశేఖర్, మంథని సమ్మయ్య, శ్రీకాంత్ చంద్రమ్మ,నిర్మల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంతరామ్ భూముల కబ్జాపై ఎంపికి ఫిర్యాదు



**ప్రజాపక్షం/గోదావరి-ఖని :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో మూతపడిన వీవింగు, స్పిన్నింగు మిల్లుల భూముల కబ్జాపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు అంతర్గాం ప్రాంత బర్మా, శ్రీలంక కాందిశీకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇండిబెల్లి రవీందర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్.శోభన్‌బాబు, ముఖ్య సలహాదారుడు సాధనాల మోహన్‌రావులు తెలిపారు. సుమారు 60 ఎకరాల భూ ములను అ క్రమించడంతోపాటు మూడు తాగునీటి బావులను కూడ అక్రమించారని తెలిపారు. మిల్లుల భూములను తిరిగి స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మిల్లుల్లో పనిచేసిన కాందిశీక కా ర్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు ఇప్పించి, వారి కోసం నిర్మించిన పునరావాసకాలనీలో ఒక్కొక్కరికి 10 గుంటల స్థలాన్ని కేటాయించేలా చూడాలని ఎంపీని కోరినట్లు వారు తెలిపారు.

## గోదావరిఖనిలో బిజెపి ‘రచ్చబండ’!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని పాత అశోక్ థియోటర్ ప్రదేశం వద్ద బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గసభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. బిజెపి పాలన 11 సంవత్సరాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంకల్ప సాకార వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ సూచన మేరకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతమైన పాలనలో భారత దేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్తంగా అవతరించిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం, సాదర దిశగా ఏలా ముందుకు సాగుతున్నాము, చారిత్రాత్మక విజయాలు, అపరేషన్‌సింధూర్, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు



వంటి వాటి గురించి ప్రజలకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నగర్ మండల అధ్యక్షురాలు ఊరకొండ అపర్ణ, మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్, జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, తిలక్‌నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్ కుమార్, నాయకులు జక్కుల నరహరి, అందే రాజ్‌కుమార్‌చారి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్, పిట్టల కొమురయ్య, అంకర్ భరత్, కళ్యాణ్, బాలు, ప్రథ్వీరాజ్, దాసరి సుమ, పవన్‌లు పాల్గొన్నారు.

## అంతర్గామ్‌లో అయిదు దశాబ్దాలుగా శరణార్థుల వెతలు!




**ప్రజాపక్షం/రామగుండం :** భారత ప్రభుత్వం పునరావాసం కల్పించినప్పటికి గత అయిదు దశాబ్ధాలుగా వారి కష్టాలు తీరడంలేదు. ఉపాధి లభించిందని సంతోషపడిన కొన్నేళ్లకే ఆ ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. ఆకలి, ఆనారోగ్య చావులకు గురయ్యారు. ప్రభుత్వాలు మారిన తమ బతుకులు మారడంలేదని పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని బర్మా, శ్రీలంక కాందిశీకులు ఆవేదనకు గురవుతున్నారు. ఇక్కడ మూతపడిన వీవింగు, స్పిన్నింగు మిల్లుల్లో పనిచేసిన కాందిశీకులకు నేటి వరకు వేతన బకాయిలు ఇవ్వడంలేదు. పునరావాసకాలనీలో ఇంటి నివాస స్థలాలు కేటాయించడంలేదు. వీటి కోసం వారు గత యాభై ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలో ప్రపంచ కాందశీక శరణార్థుల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా బర్మా, శ్రీలంక కాందిశీకుల సంఘం అధ్యక్షుడు జమ్ముల రామారావు మాట్లాడుతూ, ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బర్మా, శ్రీలంక కాందిశీకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మకు ఆదివాసుల ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ఆదివాసుల కులస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీ కుల పెద్దలు పొలం గట్టయ్య, పోలం పోషాలు, తోట దివాకర్, జంగ మొండయ్య, పొలం ల క్ష్మయ్య తోపాటు ఆదివాసి కులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మేకలను బలిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసి కుల పెద్దలు పోలం గట్టయ్య,పోలం పోషా లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ నెల మాసంలో గిరిజనుల ఇలవేల్పు దైవమైన ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పూజ కార్యక్రమంలో కుల పెద్దలు పోలం గట్టయ్య ,పోలం పోశాలు, బొడ్డు గట్టయ్య, జంగ మొం డయ్య, తోట దేవాకర్, పొలం లక్ష్మ య్య, బొమ్మిడి మల్లేష్,కూన రాజేందర్, జంగ చంద్రయ్య, తోట స్వామి, పొలం చిరంజీవి, దైనేని తిరుపతి, పొలం కిరణ్, బెల్లంకొండ శ్రీనివాస్, పొలం సతీష్,పొలం సంతోష్, బెల్లంకొండ రవితేజ, బెల్లంకొండ సుమన్, బొమ్మిడి సాయికుమార్, కూన దేవేందర్,పొలం చిన్న సంతోష్, పొలం ప్రవీణ్ తోపాటు గిరిజన కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హిందీ అనువాద పోటీల విజేతలకు బహుమతులు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం ఎన్‌టిపిసిలో పట్టణ అధికారిక భాషా అమలు కమిటి(టిఓఎల్ఐసి) ఆధ్వర్యంలో హిందీ అనువాద పోటీలను శుక్రవారం నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోదావరిఖని ప్రాంతీయ మేనేజర్ కార్యాలయం, (టిఓఎల్ఐసి) సభ్య కార్యాలయాల మధ్య ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో 50 మంది పాల్గొనగా, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలు మంథని సతీష్, సంధ్య మాద్రి, గంగామణి చిప్రిశెట్టి, అరుణ సుధ, బి.మహావీర్, యష్ రాజేంద్ర, రామ్‌శ్రీకర్, బి.శ్రావణ్‌కుమార్, కె.అభిలాష్, అహ్మద్ షరీఫ్ మొహమ్మద్, పి.వెంకటేశ్వర్, కె.సతీష్‌కుమార్, సిహెచ్.శివ్ సతీష్‌కుమార్, కె.రవీంద్రలకు బహుమతులు ప్రధానం చేశారు. హిందీ అధికారిక భాషను ప్రోత్సహించేందుకుగాను ఎన్‌టిపిసి సంస్థ కృషి చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ




కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్, ఎన్‌టిపిసి అదనపు జనరల్ మేనేజర్(హెచ్‌ఆర్) బిజోయ్ కుమార్ సిక్దార్, సీనియర్ మేనేజర్(రాజ్‌భాష) ఆదేశ్‌కుమార్ పాండే, ఎస్‌బిఐ సీనియర్ మేనేజర్ ఫల్గుణి బెనర్జీ, సీనియర్ అసోసియేట్ బి.మహావీర్‌లు పాల్గొన్నారు.

### ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను

## పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా పరిష్కరించవద్దని, ప్రోసిడ్యూరల్ ల్యాప్స్ చేయవద్దని అన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని, అనవసరంగా దరఖాస్తులను తిరస్కరించవద్దని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంతగా వరకు దరఖాస్తు పరిష్కారానికి మెగ్గు చూపాలని అన్నారు.ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తుల సంఖ్య ఆధారంగా జూన్ 23 నుంచి ఆగస్టు 14 వరకు రోజుకు ఎన్ని పరిష్కారం కావాలి, ఎన్ని బృందాలనం ఏర్పాటు చేసుకోవాలో ప్లాన్ చేసుకోని, అందుకు అనుగుణంగా బాధ్యతలను సిబ్బంది కేటాయించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు మనం పరిష్కారం చూపలేని పక్షంలో దానికి గల కారణాలను తెలియజేస్తూ స్పష్టంగా జవాబు రాయాలని, దరఖాస్తుదారుని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే ధోరణి ఉండవద్దని అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు వాటికి గల కారణాలను తెలియజేస్తూ ఎక్సెల్ షీట్ తయారు చేయాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలు జర్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా భూ భారతి చట్టం దరఖాస్తుల పరిష్కారానికి అనుసరించే కార్యచరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఎ ఓ శ్రీనివాస్ , సి సెక్షన్ సూపర్డెంట్ ప్రకాష్ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతిటి కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎవరైనా చేతివాటం ప్రయోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇండ్లు లేని ప్రతీ నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని, దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అనంతరం ఇంటిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి ‘తుమ్మల ’ను కలిసిన జిల్లా నాయకులు



**ప్రజాపక్షం/కరీంనగర్:**నూతనంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వర్‌రావును సచివాలయంలో జిల్లా నాయకులు డిసిసి అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంలు కలిశారు. జిల్లాలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వివిధ అంశాలపై చర్చించారు.

## బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి వీధికో బెల్ట్‌షాపు ఏర్పాటు చేసి తెల్లవారు నుంచి అర్ధరాత్రి వరకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని వెంటనే ఈ బెల్ట్‌షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.వేణుకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న బెల్ట్‌షాపులకు అబ్కారీశాఖ అధికారులు అండగా నిలుస్తున్నారన్నారు. ఇష్టానుసారంగా బెల్ట్‌షాపుల ఏర్పాటు, కల్తీ మద్యం విక్రయాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బెల్ట్‌షాపుల వల్ల యువత చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు.

# ఎల్కతుర్తిలో త్రిపుల్ ఐటి ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:**ఎల్కతుర్తిలో త్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.ఎల్కతుర్తిలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం బాసర త్రిబుల్ ఐటీకి అనుబంధంగా ఒకటి హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, దాని కోసం చేయవలసిన ప్రక్రియ అంతా కూడా చేసిందని వారు తెలిపారు. అందులో భాగంగా భూమి లభ్యతకు ప్రభుత్వ భూమి కూడా మండల కేంద్రానికి అందుబాటులో ఉందని, ఇంకా సరిపడ భూమి కోసం చుట్టుపక్కల రైతులతో ప్రభుత్వ అధికారులు చర్చలు చేసి ఆ భూమిని కూడా సేకరించడానికి అన్ని ప్రయత్నాలు చేశారని, అక్కడ రైతులు కూడా విద్యాసంస్థలకు ఇవ్వడానికి సుముఖంగానే ఉన్నారని తెలిపారు. ఇక్కడ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి బాసర త్రిబుల్ ఐటీ కి సంబంధించిన వైస్ ఛాన్సలర్ , సిబ్బంది కూడా ఎల్కతుర్తి మండల కేంద్రానికి వచ్చి విద్యాసంస్థ ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి



నారని తెలిపారు.ఈ విద్యాసంస్థమూలంగా ఎల్కతుర్తి మండలం రూపురేఖలు మారిపోనున్నాయని, ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని, మన ప్రాంతానికి విద్యాసంస్థ రావడానికి కృషిచేసిన హుస్నాబాద్ శాసన సభ్యులు బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఈ ప్రాంత ప్రజలు ఆనందంతో మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసి సంబరాలు కూడా చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం ఈ విద్యాసంస్థ ఏర్పాటుకు ప్రారంభంలో హడావుడి చేసింది కానీ కొంతకాలంగా విద్యాసంస్థ ఏర్పాటు ప్రక్రియలో స్తబ్దత నెలకొనడం పలు అనుమానాలకు దారితీస్తున్నదని, స్థానిక మూడు జిల్లాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారని, కార్పొరేట్ కాలేజీల్లో లక్షల ఫీజులు చెల్లించి చదివే స్తోమత లేని పేద విద్యార్థులు ఈ విద్యా సంస్థ ఏర్పాటు ద్వారా కొంత మందికైనా చదువుకునే భాగ్యం కలుగుతుందని, కావున మొదటి నుంచి త్రిబుల్ ఐటీ విద్యాసంస్థ ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపి ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్స్ తీసుకొని పేద విద్యార్థులకు చదువుకునే భాగ్యం కలిగించాలని కోరారు. అధిక ఫీజులు చెల్లించి చదువుకోలేని విద్యార్థులకుమంత్రిబాసటగా నిలబడి అడ్మిషన్స్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు ఊట్కూరు రాములు, కర్రె లక్ష్మణ్, మర్రి శ్రీనివాస్, ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనగరపు రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి మర్రి విజయ్ ఉన్నారు.

## నోట్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం / ధర్మపురి :**జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తుమ్మెనాల ప్రాథమిక పాఠశాలలో యూనియన్ డే సందర్భంగా శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ) ధర్మపురి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్క్రిప్ట్ హ్యాండ్ రైటింగ్ బుక్స్, డైరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మేనేజర్ నరేష్, ఏఎం సంతోష్, హెడ్ క్యాషియర్ సప్తగిరి, బ్యాంక్ స్టాఫ్ హరీష్, సాయికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి స్వచ్ఛంద సంస్థ చేయూత



**ప్రజాపక్షం/రామడుగు:** మండలంలోని పందికుంటపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు చీమ్మల్ల శ్రీనివాస్‌కు ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ హోప్ 4 స్పందన ఆద్వర్యంలో నార్త్ అమెరికా తెలుగు సంఘం నాట్స్ వారి ఆర్థిక సహకారంతో స్వయం ఉపాధిలో బాగంగా కిరాణాషాపుని ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ గత 11 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయంత తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శుక్రవారం దాదాపు రూ.1.70 వేల ఆర్థియ సహాయం చేసి కిరాణా షాపును, అందులో సామాగ్రిని అందజేశారు. ఈ సంధర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ నిరుపేదలకు చేయూతనివ్వడం వికలాంగులు, దివ్యాంగులను ఆదుకోవడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డా.రఘు, యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, కోట లక్ష్మి రాజం, సంస్థ సభ్యులు మహేష్ దయ్యాల, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు నాటు వైద్యం అంటూ కాల్చవొద్దు

### పశు వైద్యురాలు కళ్యాణి

**ప్రజాపక్షం/ముత్తారం :** మూగజీవాలకు ఎలాంటి వ్యాధులు సోకిన వైద్యులను సంప్రదించాలని అలాకాకుండా పశువుల యజమానులు నాటు వైద్యం వాతలతో(ఇనుప సువ్వలతో వేడి చేసి) కాల్చవద్దని, పశువులను ఇనుప సువ్వలతో వేడి చేసి కాలిస్తే నరాలు తెగిపోయి పశువులకు ప్రాణహాని ఉంటుందని పశు వైద్యురాలు కళ్యాణి అన్నారు.శుక్రవారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సల్పాల రవి కుమారుడు నగేష్ చెందిన గొర్రెకు వ్యాధి సోకగా గొర్రెను పశు వైద్యశాలకు శుక్రవారం వైద్యం కోసం తీసుకువచ్చారు.వైద్యురాలు కళ్యాణి గొర్రెకు వైద్య పరీక్షలు నిర్వహించగా తీవ్ర జ్వరంతో మూగజీవి అల్లాడుతుండగా అలాగే గొర్రెకు అక్కడక్కడ ఇనుప సువ్వతో వేడి చేసి కాల్చిన గాయాలు చూసిన



వైదురాలు యజమానికి పశువుల ఆరోగ్యంపై,పశువుల పెంపకంపై పలు సూచనలు చేశారు. మూగజీవాలకు ఎలాంటి వ్యాధులు సోకిన పశు వైద్యశాలలోని వైద్యులను సంప్రదించాలని అలాకాకుండా నాటువైద్యం అంటూ వాతలతో కాల్చవద్దని పశువుల యజమానులకు సూచించారు.

## లేబర్ కోడుల రద్దుకు జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### జిల్లా కార్మిక సంఘాల జెఎసి సమావేశంలో కార్మిక నేతల పిలుపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** శుక్రవారం రోజున పెద్దపల్లి. జిల్లా కేం( దంలోనీ సిఐ టీ యు కార్యాలయంలో కార్మిక సంఘాల జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఐ ఎన్ టి యు సీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల సతీష్,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ,ఐ ఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరీ నరేష్, టీ యు సి ఐ జిల్లా కార్యదర్శి రాజేందర్, ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు డి లచ్చన్న లు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నాడని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి కార్మికులకు ఉరితాళ్ళుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గం మీద పెద్దఎత్తున దాడి చేస్తున్నారని అన్నారు. కార్మిక సంఘాలను లేకుండా కార్మికులను పెట్టుబడిదా




రులకు బానిసలుగా చేసే కుట్రకు మోడీ ఒడిగట్టాడని అన్నారు.ఈ మోడీ ఫాసిస్టు ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, కర్షకులు రైతులు అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్మిక సంఘాల నాయకులు సి ఐ టి యు జిల్లా నాయకులు రవీందర్, ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులకు ఐ రాజేశం ,టి యు సి ఐ నాయకులు రమేష్, వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ నంబర్‌లేని, నంబర్ ప్లేట్ దాచి, కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు సిబ్బంది వివిధ టీంలుగా ఏర్పడి ఏకకాలంలో ముమ్మర తనిఖీలు చేశారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 306 వాహనాలను సీజ్ చేశారు. నెంబర్ ప్లేట్స్ సారిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను వదిలేశారు.



## ఎమ్మెల్యే సతీమణి మొదటి వర్ధంతి



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి స్వర్గీయ మేడిపల్లి రూపాదేవి ప్రథమ వర్ధంతి సంధర్భంగా పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ మున్సిపల్ చైర్మన్, గుర్రం నీరజ భూంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిపి ఒళ్లాల కృష్ణహరి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, ముద్దం తిరుపతి గౌడ్, ఆత్మ చౌర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్, కడారి శంకర్, మునిగాల సుధాకర్, తోడేటి డేవిడ్, మావురపు రాములు, దూస కైలాషపతి, మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, పత్తిపాక నరేష్, జక్కుల అనిల్, చుప్ప శ్రీనివాస్, చిలుక సంజీవ్, గుంటి స్వరూప, గ్రామ శాఖ అధ్యక్షుడు, సత్తు శ్రీనివాస్, గన్ను సంజీవరెడ్డి, గడమల్ల గంగారం, జడి రాజు, మచ్చ రమేష్, రవీందర్ రెడ్డి, అనుమాండ్ల సత్యం, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, పాలూరి ప్రసాద్, కొట్టె చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, ఎలుగు రాజేందర్, కల్లెపల్లి అజయ్ బాబు, బండారి రాజేష్, చాంద్ పాషా, ఎండి రజాక్ కార్యకర్తలున్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయకుంటే లారీలు అడ్డుకుంటాం

### మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్

**ప్రజాపక్షం/ముత్తారం :** దుబ్బ తరలింపు కోసం వచ్చే లారీల రాకపోకల వల్ల ఓడేడు గ్రామంలోని ఎస్సీ కాలనీ నుండి మల్లన్న గుడి మీదుగా మానేరు వద్దకు వెళ్లే రోడ్డు పూర్తిగా చెడిపోవడం జరుగుతుందని, చెడిపోయిన రహదారికి మరమ్మత్తులు చేస్తామని చెప్పి ఇప్పుడు మాట మారుతున్నారని చెడిపోయిన రోడ్డుకు ఇచ్చిన మాట



ప్రకారం మరమ్మత్తులు చేయాలని చేయనిపక్షంలో దుబ్బ లారీలను అడ్డుకోవడం జరుగుతుందని ఓడేడ్ గ్రామ మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడులో గత మూడు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు రైతుల పంట పొలాల్లో ఇసుక మేటలు భారీగా పెట్టడంతో అప్పటి దుబ్బ ఇసుకను కొంత మేరకు గతంలో తరలించిన మిగిలిపోయిన ఇసుక దుబ్బను గత 30 రోజులుగా లారీలతో తరలిస్తున్నారు.అయితే ఈ దుబ్బఇసుక తరలింపుకు వచ్చే లారీల వల్ల రోడ్డు పూర్తిస్థాయిలో చెడిపోవడం జరుగుతుందని చెడిపోయిన దారిని బాగు చేయాలని మాజీ సర్పంచ్ పలుమార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందన్నారు. చెడిపోయిన రహదారికి మరమ్మత్తు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లను తీరుపై శనివారం దుబ్బను తరలించే లారీలను అడ్డుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

## దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. మంథని మున్సిపల్ పరిధి బోయిన్ పేట వాసులకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రంలో ప్రవేశ పెట్టినటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జిల్లాలో ఈ నెల 26 వరకు నిర్వహించనున్న నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సంధర్బంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్దుల శాఖ ఆద్వర్యంలో వారం రోజులపాటు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాల్లో, విధ్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. యువత, విధ్యార్థులు మత్తుపధార్థాల బారిన పడకుండా చూడాలన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్దాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని పాఠశాలల్లో ప్రదర్శించాలని, వివిధ టోల్‌ఫ్రీ నెంబర్లపై ప్రచారం చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఈ నెల 26 వరకు జిల్లాలో నిర్వహించనున్న ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, సిఐ పుల్లయ్య, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, డివైఎస్‌వో శ్రీనివాస్ గౌడ్, సిడిపివో శ్రీమతి, క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, డిసిపిఓ పర్వీన్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే సతీమణి రూపాదేవికి ఘన నివాళి



**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి మొదటి వర్ధంతి సందర్భంగా శుక్రవారం గంగాధర మండలం బూరుగుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా స్వర్గీయ రూపాదేవి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో రూపాదేవి జ్ఞాపకార్ధం విధ్యార్థుల దాహార్తిని తీర్చడానికి వాటర్ కూలర్‌ను నాయకులు గడ్డం అంజయ్య, బైరిశెట్టి సంపత్, దూలం ఆంజనేయులు గౌడ్‌లు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం జానీ, బత్తిని విజయ్, అత్తాపురం తిరుపతి, ఆడెపు మధుసూధన్, ఆడెపు మహేష్, కొలిపాక లక్ష్మణ్, బొమ్మరవేణి శ్రీనివాస్, పద్మారావు, ఎలిగేటి మల్లిఖార్జున్, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తదితరులున్నారు.

### కరీంనగర్‌లో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో

# సంవిధాన్ బచావో ర్యాలీ

## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సంవిధాన్ బచావో ర్యాలీ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ఎవడవల్లి వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు ఇందిరా చౌక్ నుంచి సివిఆర్ఎన్ రోడ్ మీదుగా కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున భారత్ సంవిధాన్ బచావో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన చేపట్టి అట్టడుగు వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడానికి పోరాటం చేసి విజయం సాధించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత జాతీయ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ, ప్రజా పాలన ప్రభుత్వంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొలువుదీరిని నాటి నుంచి రాజ్యాంగంపై జరుగుతున్న దాడులపై విధ్యార్థులకు వివరిస్తూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అగ్రనాయకులు రాహుల్‌గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంవిధాన్ బచావో కార్యక్రమంలో భాగంగా వైట్ టీ షర్ట్ మూమెంట్ అనే కార్యక్రమాన్ని తీసుకుని తెల్ల టీ షర్టు ధరించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ర్యాలీలు చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా కరీంనగర్‌లో ఇందిరా చౌక్ నుంచి కోర్టు చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి కమిటీలు వేయడంతో పాటు భవిష్యత్తు కార్యచరణపై అంతర్గతంగా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కరీంనగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ ఉప్పరి విశాల్, ఎన్ఎస్‌యుఐ నాయకులు సాయి, ప్రశాంత్, జియా ఉల్లా, బిస్మి, విక్రం, అజ్మత్, శివ, అనిల్, సాయిచరణ్, మనోజ్, గట్టు, సమీర్, వెంకట రమణారెడ్డి తదితరులున్నారు.

# కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

## మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** కేసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని, తెలంగాణలో కాలేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కట్టి ప్రపంచ స్థాయిలో తెలంగాణ లో గుర్తింపు తెచ్చిన ప్రాజెక్టు అని, ఎలక్షన్లలో కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి కెసిఆర్ పేరు ప్రతిష్టలను దెబ్బతినే విధంగా చేశారని, ఇప్పుడు కమిషన్ వేసి కేసీఆర్ ను విచారణ పేరుతో వేధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రోజున పెద్దపల్లి బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంథని,పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల మండలాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని, పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు పరిచి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పని చేసిందని, కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి లబ్ధి చేరే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి బిఆర్ఎస్ నాయకులపై కుట్ర, కుతంత్రాలతో కేసులు నమోదు చేస్తూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎదుర్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, రామగుండం బిఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ఈ హామీలను ప్రశ్నిస్తూనే గ్రామ స్థాయి, పట్టణ స్థాయిలలో పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల మండలాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు మోహన్ రావు, నారాయణదాసు మారుతి, ఇరుగురాళ్ల శ్రావణ్ ,సాయి, నరేష్, బుర్రి వెంకట్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమం..



**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, మెట్లకు యంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల నాణ్యత, పథకం సమర్థవంతంగా అమలు చేయడానికి మార్గదర్శకాలపై ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఈసీ నవీన్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీలత, టిఏలు శివ, స్వప్న, సివోలు కోటిరెడ్డి, రవీంధర్ తదితరులు పాల్గొన్నారు

## ఆబాది జమ్మికుంటలో రెవెన్యూ సదస్సు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండల కేంద్రంలోని ఆబాది జమ్మికుంటలోని రైతు వేదికలో భూ సమస్యల పరిష్కారానికై శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 566 ధరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్ఓ రమేష్, సర్వేయర్, మనోజ్‌రావుతో పాటు రెవెన్యూ సిబ్బంది, రైతులున్నారు.

## రేషన్ షాపుకు తాళం వేసి వేధిస్తున్నారు

### రేషన్ డీలర్ రాళ్ల పద్మ ఆవేదన



**ప్రజాపక్షం/రామడుగు:** తాము కేవలం దళితులమనే కక్షతో తమపై కొన్ని కుటుంబాలు మానసిక ఇబ్బందులకు గురిచేస్తూ రేషన్ షాపుకు తాళం వేసి వేదింపులకు గురిచేస్తున్నారని రేషన్ డీలర్ రాళ్ల పద్మ లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పందికుంటపల్లి, కురుమపల్లి గ్రామాలకు సంబందించిన రేషన్ షాపు నంబర్ 630 రేషన్ డీలర్ రాళ్ల సునీత లక్ష్మణ్‌లను గతంలోనే కేటాయించారని, కరోనా సమయంలో రాళ్ల సునీత కరోనా వ్యాధితో మృతి చెందారని తెలిపారు. ఆ సమయంలో భర్త లక్ష్మన్ రేషన్ షాపును నడిపించి ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. ఈ నేపధ్యంలో కొద్ది రోజుల క్రితం పందికుంటపల్లి రేషన్ షాపును ఎస్టీకి రిజర్వ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా గ్రామంలో ఎవరూ ఎస్టీలు లేకపోవడంతో ఎస్సీ కోటాలో రాళ్ల లక్ష్మణ్ రెండో బార్య పద్మ పేరుతో ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. దీంతో రెవెన్యూ అధికారులు రాళ్ల పద్మకు రేషన్ డీలర్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన పలువురు రేషన్‌షాపు నడపకుండా అడ్డుపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## పొన్నారంలో ముమ్మరంగా బడిబాట

ప్రజాపక్షం /మందమర్రి : పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ సెకండరీ హైస్కూల్‌లో బడిబాట కార్య క్రమం ముమ్మరంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉపా ధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ గ్రామ స్తులతో కలిసి విద్యార్థులను ప్రభుత్వ పాఠ శాలలో చేర్పించడానికి కృషి చేస్తున్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా గతంలో ఉన్న 500కు పైగా విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రయత్నిస్తున్నామని ఈ కార్య క్రమం నిర్వహిస్తున్న పంచాయతీ కార్య దర్శి హరీష్, ఉపాధ్యాయులు దత్తుమూర్తి, ఎంఇఒ, సెకండ్ హెచ్‌ఎం పి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్, గౌరవ అధ్యక్షుడు ఈద లింగయ్య, మాజీ ఉపస ర్పంచ్ పెంచాల మధు తెలిపారు.

## యోగా దినోత్సవానికి సన్నద్ధం

### చింతకుంట పాఠశాలలో మండల విద్యాధికారి పర్యటన

ప్రజాపక్షం / సిర్పూర్ (టి) : ఈ నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్స వానికి సన్నద్ధమవుతున్న తరుణంలో సిర్పూర్ (టి) మండలంలోని చింతకుంట గ్రామంలోని పాఠశాలను శుక్రవారం నాడు మండల విద్యాధికారి వేణుగోపాల్ సంద ర్శించారు. ఈ పర్యటనలో ఆయన పాఠ శాల విద్యా ప్రమాణాలు, సౌకర్యాలపై దృష్టి సారించారు. పాఠశాలలో క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం ఉన్నదీ లేనిదీ తనిఖీ చేశారు. అంతేకాకుండా, హాజరు పట్టికలు, మార్కు ల రికార్డులు, ఇతర పరిపాలనా రికార్డు లను ఆయన సరిచూశారు. తరగతి గదు లు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాల లభ్యతను, మధ్యాహ్న భోజనం, పుస్తకాల పంపిణీ వంటి ప్రభుత్వ పథకాల అమలును వేణుగోపాల్ పర్యవేక్షించారు. విద్యా ప్రమాణాలను పెంపొందించడంపై ప్రత్యేక సూచనలు చేశారు. యోగా దినో త్సవ నిర్వహణకు సంబంధించిన ఏర్పా ట్లను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్శన ద్వారా పాఠశాలకు అవసరమైన మార్గదర్శకత్వం లభిస్తుందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : వర్షాకాలంలో పారి శుద్ధ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండా లని, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడాలని కాగ జ్‌నగర్ ఎంపిడిఒ పంచాయతీ కార్యదర్శులకు సూచిం చారు. కాగజ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ ఫీల్డ్ అసి స్టెంట్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ చంద్రశేఖర్, హౌజింగ్ ఏఈ మహేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్‌లు, తదిత రులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని సిర్పూర్ పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి (హెచ్‌ఆర్‌ఐఆర్) అన్నారు. శుక్రవారం సిర్పూ ర్ పేపర్ మిల్లు వ్యవస్థాపకులు హరి శంకర్ సింఘానియా 92వ జయంతిని పురస్కరించుకుని ఎస్‌పిఎం హెచ్‌ఆర్‌డి భవనంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన రక్తదాన శిబి రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిఎం గిరి మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారని, ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరా రు. ఈ రక్తదాన శిబిరంలో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి సమకారంతో సిర్పూర్ పేప ర్ మిల్లు ఉద్యోగులచే 101 యూనిట్‌ల రక్తం సేకరించిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని హెచ్‌ఆర్, ఐఆర్, అడ్మిని స్ట్రేషన్, సిఎస్‌ఆర్ విభాగాలు, అన్ని శాఖల ప్రతినిధులు, సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేయడం జరిగిం దన్నారు. రక్తదానం చేసిన ఉద్యోగులను ఈ సందర్భంగా జిఎం అభినందించారు. అంతకు ముందు సిర్పూర్ పేపర్ మిల్లు వ్యవస్థాపకులు హరి శంకర్ చిత్రపటానికి పూలమా ల వేసి మిల్లు ప్రతినిధులు, ఉద్యోగులతో కలిసి ఘన నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిఎం ఇన్స్ట్రుమెంటేషన్ గిరీష్ రాయ్, సురేంద్ర, నర్ఖడే, డాక్టర్ శశిధర్ రెడ్డి, వి.ఎన్ ఠాకూర్, లక్ష్మణ చౌదరి, ఉమేష్ చంద్ర మిశ్రా, భా స్కర్ పంత్, ఎల్ సందీప్‌కుమార్, కిరణ్‌కుమార్ తివారి, అ మూ ల్య కుమార్ ప్రధాన్, తన్నీరు విజయ్‌కుమార్, మిల్లు ప్రతి నిధులు, సిబ్బంది, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత: ఇద్దరు అరెస్ట్



ప్రజాపక్షం / మందమర్రి: మందమర్రి సర్కిల్ పరిధిలో నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టేం దుకు పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తం గా చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా శుక్రవారం ఉదయం నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. సుమారు రూ. 1 లక్ష విలువ చేసే 40 కిలోల నకిలీ పత్తి విత్తనాల బస్తాను స్వాధీనం చేసుకొని, ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. మందమర్రి పోలీసులు వ్యవ సాయ శాఖ అధికారులతో కలిసి సంయుక్త ఆప రేషన్ నిర్వహించారు. శుక్రవారం కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేని నకిలీ పత్తి విత్తనాలను అక్రమంగా రైతులకు విక్రయించడా నికి ప్రయత్నిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసు లకు అందింది. ఈ సమాచారం మేరకు, మందమర్రి ఎస్ హెచ్‌ఓ ఆధ్వర్యంలో పోలీ సు సిబ్బంది, మండల వ్యవ సాయ అధికారి జి. కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధి కారి శ్రీ ముత్యం తిరుపతిలతో కూడిన బృందం ఊరు మందమర్రి గ్రామ సమీపంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద తనిఖీలు నిర్వహిం చారు. తనిఖీల సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను విచారించగా వారి వద్ద ఎలాంటి పత్రాలు, బిల్లులు, లేబుల్స్ లేని 40 కిలోల నకిలీ పత్తి విత్తనాల బస్తాను గుర్తించారు. పట్టుబడిన నిందితులను మందమర్రి మండలం బురదగూడెం గ్రామానికి చెందిన ముప్వ గౌతమ్, ముంద్రు మణి గా గుర్తించారు. విచార ణలో, వారు ఈ విత్తనాలను ఆంధ్రప్రదే శ్‌కు చెందిన వ్యక్తి వద్ద కొనుగోలు చేసి నట్లు అంగీకరించారు. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవ హరించి నకిలీ విత్తనాలను పట్టుకున్న మందమర్రి పోలీసు లను ఎఎస్‌ఐ మల్లేష్, కానిస్టేబుళ్లు విశ్వనాథ్, సురేందర్, చైతన్య కుమార్‌లను మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు.

## పశువైద్యురాలి బదిలీపై సిర్పూర్ (టి)లో విమర్శలు

ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) : మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రి వైద్యురాలు భవిత బదిలీపై విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ పశువైద్యురా లిగా విధుల్లో చేరిన ఎనిమిది నెలలకే ఆమె డిప్యుటేష న్‌పై వెళ్లడం సాధారణంగా సాధ్యం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ సర్వీస్ నిబంధ నల ప్రకారం, డిప్యుటేషన్‌కు కనీస సర్వీస్ నిబంధ నలు ఉంటాయి. సాధారణంగా ఒక ఉద్యోగి కనీసం 2 నుండి 3 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన తర్వాతే డిప్యుటేషన్‌కు అర్హులవు తారు. గత సంవత్సరం అక్టోబర్‌లో నియమితులైన ఆమెకు బదిలీ వరకు ఎనిమిది నెలలు చాలా తక్కువ సమయం. కొత్తగా చేరిన వైద్యురాలికి ప్రభుత్వ విధా నాలు, పద్ధతులు, పని వాతావరణంపై అవగాహన ఏర్పడటానికి సమయం పడుతుంది. ఈ దశలో డిప్యుటేషన్‌పై పంపడం పశుసంవర్ధక శాఖకు గానీ, వైద్యురాలికి గానీ ప్రయోజనం ఉండదని విమర్శ కులు అంటున్నారు. చాలా చోట్ల వైద్యుల కొరత ఉన్న నేపథ్యంలో, కొత్తగా చేరిన వైద్యురాలిని తక్కువ సమయంలోనే డిప్యుటేషన్‌పై పంపడం ప్రభుత్వ అవ సరాలకు విరుద్ధం కావచ్చని వాదిస్తున్నారు. డిప్యుటే షన్‌కు అనుమతి ఇచ్చే అధికారులు కూడా ఈ నిబం ధనలను పరిశీలిస్తారని, తక్కువ సర్వీస్ ఉన్నవారికి అనుమతి ఇవ్వడం అరుదని పేర్కొంటున్నారు. అయినప్పటికీ, కొన్ని అసాధారణ పరిస్థితుల్లో మిన హాయింపులు ఉండవచ్చని తెలుస్తోంది.

**ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక అధికారిగా బదిలీ**

సిర్పూర్ (టి) మేజర్ గ్రామ పంచాయతీ ఇందిరమ్మ కమిటీ ప్రత్యేక అధికారిగా వైద్యురాలు భవితను నియమించినట్లు సమాచారం. రాజకీయ జోక్యం వల్ల గానీ, ప్రభుత్వ ఆదేశాలు లేదా ఉన్నతాధికారుల ప్రత్యేక ఆమోదంతో గానీ ఈ బదిలీ జరిగి ఉండవ చ్చని చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఇన్‌ఛార్జి వైద్యు డిగా విజయ్‌ను నియమించారు. ఆయన రాసపల్లి ఆసుపత్రిలో వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. గత మూడేళ్లుగా ఇన్‌ఛార్జి వైద్యులతోనే నడుస్తున్న ఈ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వైద్యులను నియమించినా ప్రయోజనం లేకపోయిందని రైతులు, పశువుల యజమానులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## విద్యతోనే భవిష్యత్తును నిర్మించుకోవచ్చు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : విద్యతోనే మంచి భవిష్య త్తును నిర్మించుకోవచ్చని ఎంజెపి బాలికల పాఠశాల ప్రిన్సిపల్ సుకన్య అన్నారు. పదవ తరగతి వార్షిక పరీ క్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన లిఖిత, ఐశ్వర్యను శుక్ర వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కన బరిచిన విద్యార్థినులను పూర్తిగా తీసుకొని ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు విద్యను అభ్యసించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదం డ్రులు, ఉపాధ్యాయురాలు,పాఠశాల సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ల రికవరీలో సిఇఆర్ పోర్టల్ ఎంతో కీలకం



ప్రజాపక్షం/వాంకిడి : చోరికి గురైనా, పోగొట్టుకున్న సెల్ లను రికవరి చేయడంలో (సిఇఐఆర్) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ ఎంతో కీలకమని దీనికి ఉపయోగించి పోయిన మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి గుర్తించవచ్చని వాంకిడి ఎస్‌ఐ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్‌కు చెందిన శ్రీనివాస్ కమానా దగ్గర వన్‌ప్లస్ మొబైల్ పోగొట్టుకుని వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు. మొబైల్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబ ర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్‌ను ఎస్‌ఐ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ప్రశాంత్ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించ బడిన ప్రతీ ఒక్కరు త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ త్వరగా ట్రేస్ అవ్వడా నికి ఎక్కువగా అవకాశం ఉంటుందని తెలిపారు. మొబైల్ పోయినా, దొంగిలించబడిన బాధితులకు ఎవరు ఆందోళన చెంద కుండా సిఇఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఆయిల్ పామ్‌తో అధిక లాభాలు

### హార్టికల్చర్ అధికారిని సుప్రజ



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : వాణిజ్య పంటగా ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభాదాయకంగా ఉంటుందని రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపాలని కాగజ్‌నగర్ హార్టికల్చర్ ఆఫీసర్ సిహెచ్ సుప్రజ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండ లంలోని కోసిని గ్రామంలో నాల్గవ సంవత్సరం పంటకు సిద్ధంగా ఉన్న ఆయిల్ పామ్ తోటలను రైతులతో కలిసి సందర్శించి ఎక రాకు ఎన్ని మొక్కలు నాటారు, ఏ మేరకు రైతుకు దిగుబడి వస్తుం దని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు యాజ మాన్య పద్దతులు పాటిస్తే దీర్ఘకాలం పాటు మంచి దిగుబడి వస్తుం దని ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. అనంతరం యాజమాన్య పద్దతుల గురించి రైతులకు వివరించారు. ఆయిల్ పామ్ తోటలు నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలన్నారు. షెడ్యూల్డ్ ప్రకారం ఎరువులు వేసినట్లయితే నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిక్ కంపెని సిఇఒ ఉదయ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, రైతులు రామ్మోహన్‌రావు, తదత రులు పాల్గొన్నారు.

## తప్పుడు ధ్రువీకరణ పత్రం అంశంపై పూర్తి విచారణ

### జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధి కారి రావూరి శ్రీనివాస్ రావు తప్పుడు ధృవీకరణ పత్రముతో ఉద్యోగం చేస్తున్నారని పలు పత్రికలలో వచ్చిన కథనాలు, దరఖా స్తుల ప్రకారంగా రావూరి శ్రీనివాసరావు కుల ధ్రువీకరణ పత్రము విషయంలో పూర్తి విచారణ జరగనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ అధికారిపై పూర్తి విచారణ జరిపి తదుపరి చర్యల కొరకు జిల్లా కలెక్టర్ ద్వారా హైదరాబాదులోని డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కు ఈ నెల 9వ తేదీన నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు.

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ఈ నెల 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంను జిల్లాలో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎంవి. రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, ప్రతిరోజు యోగ కొరకు కొంత సమయం కేటాయించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేసే దిశగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచారం చేయాలని తెలిపారు.

## మెప్మా స్వయం సహాయక సంఘాలకు కోటి రూపాయల ఋణం

### ఎస్‌బిఐ మేనేజర్ ఎం.శ్రీకాంత్



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మెప్మా స్వయం సహాయక తొమ్మిది సంఘాలకు ఒక కోటి రూపాయలు రుణం మంజూరు చేసినట్టుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కళ్యాణిఖని బ్రాంచ్ మేనేజర్ మల్లవరపు శ్రీకాంత్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల వారు ఇచ్చిన రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని. భవిష్యత్ లో మరింత ఎక్కువ మొత్తం లో ఆర్థిక సహాయం బ్యాంక్ ద్వారా అందిస్తామని మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మహేందర్.. బ్యాంక్ సిబ్బంది నిహారిక, అశోక్, ప్రసాద్, మెప్మా టిఎంసి ఏనుగు రఘురామ్, మెప్మా ఆర్‌పిలు సంఘ సభ్యురాళ్ళు పాల్గొన్నారు.

## పోడు రైతులను ఆదుకోవాలి..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** గత 30 సంవత్సరాల నుండి పోడు సాగు చేసుకుంటున్నా మండలంలోని పోడు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో శుక్రవారం మండల డిప్యూటీ రేంజ్ అధికారికి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా అగ్గిమల్ల రాజేష్,మాట్లాడుతూ పోడులేందే జీవితాలు లేవు పోడును నమ్మకుని జీవనమెల్లదిస్తున్న మండలంలోని రైతులు అకస్మాత్తుగా అటవీ అధికారులు పోడు రైతుల భూములలో ఇతర చెట్ల విత్తనాలను ముళ్లకంచే విత్తనాలు నాటుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న తీరు భావ్యం కాదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోడు రైతులు,ధర్మ సమాజ్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ డిమాండ్ చేశారు రు. ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయ సూపరిడెంట్ రమణా చారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజుల వసూలు చేస్తూ, విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ,విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడికి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పుస్తకాలు, యూనిఫామ్ బహిరంగంగానే వారి పాఠశాలల్లో అమ్ముతున్నారని, స్పెషల్ ఫీజులంటు పిల్లల తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా మానవ హక్కుల కమిటీ సభ్యులు కొండ శశాంక్, రాజశేఖర్, రోహిత్ ఉన్నారు.

## మనక్ పథకంపై 23న టెలికాన్ఫరెన్స్

### విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య

**ప్రజాపక్షం / మంచిర్యాల :** ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ పథకంపై ఈనెల 23వ తేదీ సోమవారం ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఉంటుందని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్య ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఈ శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. 2025, 26 విద్యా సంవత్సరానికి గాను ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ పథకం ద్వారా విద్యార్థుల ప్రాజెక్టుల నామినేషన్లు జూన్ 15 నుండి సెప్టెంబర్ 15 వరకు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విషయ నిపుణులు, ఎస్‌ఇఆర్‌టి అధ్యాపకులు 2025, 26 సంవత్సరానికి ఇన్‌స్పైర్ అవార్డుల ఆన్‌లైన్ నామినేషన్ విధానం, అలాగే ఇన్‌స్పైర్ అవార్డులలో పాల్గొనడానికి సంభావ్య రంగాలను అన్వేషించడం, వినూత్న ప్రాజెక్టులపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రసంగిస్తారు.

కావున, జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ అందరూ తమ పాఠశాలల నుండి టిఎస్‌ఎటి నెట్‌వర్క్ ద్వారా ప్రసారం చేయబడే ఈ లైవ్ ఇంటరాక్షన్ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, సంబంధిత ఉపాధ్యాయులు, 6 నుండి 12 తరగతుల విద్యార్థులు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు. సందేహాల నివృత్తి కోసం జిల్లా సైన్స్ అధికారి ఎస్. మధుబాబును 9849550200 నంబర్‌లో సంప్రదించవచ్చు అని తెలిపారు.

## ఓపెన్ జిమ్‌కు కరువైన రక్షణ...!




**ప్రజాపక్షం/ముధోల్ :** ప్రస్తుత ఆధునిక యుగంలో శారీరక మానసిక ఒత్తిడితో ప్రతి ఒక్కరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని వ్యాయామమే అన్ని రోగాలకు మందు అని తెలిసిన విషయమే.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఓపెన జిమ్ లను ఏర్పాటు చేసింది.మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేశారు.ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళల్లో యువకులు విద్యార్థులు సానికులు వ్యాయామం కొరకు క్రీడా మైదానానికి విధిగా వెళుతుంటారు.ఈయితే వివిధ రకాల కసరతులు చేయడానికి పట్టణాల్లోనే జిమ్ లు అందుబాటులో ఉండేవి.స్థానికంగానే ఓపెన్ జిమ్ అందుబాటులోకి రవాడంతో వామ్ అప్ చేయడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.స్థానికులు సైతం క్రీడా మైదానానికి ఓపెన్ జిమ్ లో ఏర్పాటు చేసిన పరికరాలతో వ్యాయామం చేసేవారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎన్నో వేల సంవత్సరాల నుండి మహా ఋషులు మానవునికి బోధించారు.దీంతో ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉంటూ వ్యాయామం యోగ మెడిటేషన్ చేస్తున్నారు.అయితే రాను రాను ఓపెన్ జిమ్ నిర్వహణ పై దృష్టి సారించకపోవడం వల్ల పరికరాలు విరిగిపోయాయి.అదేవిధంగా చుట్టూ ఏర్పాటు చేసిన రక్షణ ఫెనిషింగ్ సైతం నేలకొరిగింది.దీంతో ఎంతో విలువైన జిమ్ పరికరాలు స్థానికులకు పనికి రాకుండా పోతున్నాయని వాపోతున్నారు.స్థానిక అధికారులు స్పందించి ఓపెన్ జిమ్ లో విరిగిన పరికరాలను సరి చేయడంతో పాటు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

## నిర్మల్‌లో సంచలన కిడ్నాప్ కేసు ఛేదన..

### అరుగురు నిందితుల అరెస్ట్..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మాజీ డీసీసీబీ చైర్మన్ చిక్యాల హరీష్ కుమార్ రావు కిడ్నాప్ కేసును నిర్మల్ పోలీసులు మూడు రోజుల్లో ఛేదించి,ఈ నేరంలో పాల్గొన్న ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు.ఈ కిడ్నాప్ వెనుక ప్రధాన సూత్రధారి షేక్ హైదర్ అని పోలీసులు గుర్తించారు.వ్యక్తిగత పగతో హదర్ ఈ కుట్ర పన్నినట్లు తెలింది.హైదర్ బానాల ప్రిన్స్ మరో నలుగురు సహచరులతో కలిసి ఈ కిడ్నాప్‌ను అమలు చేశారు.నిందితులు హరీష్ కుమార్ రావును కిడ్నాప్ చేయడమే కాకుండా,ఆయన వద్ద నుండి 5000 రూ నగదు,బంగారు ఆభరణాలను దొంగిలించి,భారీగా 3 కోట్ల విడుదల కోసం డబ్బు డిమాండ్ చేశారు.ఈ భయంకరమైన సంఘటన జూన్ 15 అర్ధరాత్రి జరిగింది.నిందితులు బలవంతంగా హరీష్ కుమార్ రావు ఇంట్లోకి చొరబడి,ఆయన్ను కారులో ఎక్కించుకుని హైదరాబాద్ వైపు వెళ్లారు.అయితే,బాధితుడి మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద హరీష్ కుమార్ రావు తన చేతి కట్లను విడిపించుకుని తప్పించుకున్నారు. కేసును దర్యాప్తు చేయడానికి నేరస్థులను పట్టుకోవడానికి ఆమె ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కిడ్నాప్‌కు ఉపయోగించిన కారు,బంగారు చైన్ రూ.2000 నగదు,పలు మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు విజయవంతంగా పరిష్కరించబడిన సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ,ప్రజల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పునరుద్ఘాటించారు.

## తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 2025–26 విద్యా సంవత్సరానికి నాలుగో తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి పోటీల్లో మెరిట్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఈ పోటీలు జరుగుతాయని, ఈ నెల 25న ఆసిఫాబాద్‌లోని గిరిజన క్రీడా పాఠశాల గ్రౌండ్‌లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తారన్నారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జూలై 1 నుండి జూలై 5 వరకు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు ఉంటాయని, ఎంపిక ప్రక్రియలో భాగంగా 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, 6 × 10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు వంటి తొమ్మిది విభాగాల్లో మొత్తం 27 మార్కులకు ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారని, మరింత సమాచారం కోసం అథ్లెటిక్స్ కోచ్ విద్యాసాగర్‌ను 8008090626 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ లోని విశ్వశాంతి పాఠశాల విద్యార్థులతో ఏరియాలోని బస్టాండ్ ప్రాంగణంలో శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్ పర్యవేక్షణలో ఎస్ఐ మేకల సంతోష్ ట్రాఫిక్ నిబంధనలు, నియమాలు పాటించాలి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రెగ్యులేషన్ పోలీసింగ్ లో భాగంగా ఏరియా లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. ఇటీవల చిన్న పిల్లలు, స్కూల్ చిల్డ్రన్ కి జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా విశ్వశాంతి స్కూల్ విద్యార్థులకి ట్రాఫిక్ రూల్స్, నియమాలు పాటించాలిని అవగాహనను కల్పించారు. వాహనాల పైన రోడ్డు దాటే క్రమంలో పిల్లలని పాఠశాలల వద్ద దించే సమయంలో వారి తల్లి దండ్రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్ బాలురు వాహనాలను నడిపితే వారి పేరెంట్స్ కు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. నిత్యం రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నాయని, ప్రజలు రోడ్డు మీద వాహనాలు నడిపే సమయాల్లో స్వీట్ బెల్టు, హెల్మెట్ ధరించడం, చరవాణిని వాడకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..




ప్రజాపక్షం/నేరడిగొండ : నేరడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామంలో టీఎస్‌డబ్ల్యూ ఆర్ జెసి బాలికల పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్లాకార్డు ధరించి గ్రామంలోని పురవీధుల గుండా మత్తు పదార్థాల సేవనంపై (డ్రగ్స్) కి వ్యతిరేకంగా స్లోగన్స్ ఇస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత జీవితాలు కుటుంబాలకు కుటుంబాలు గుల్లయ్యేతీరును వివరిస్తూ కుటుంబాలు యాంటీ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఏ విధంగా ఉండాలో ఈ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణవేణి,ఉపాధ్యాయ బృందం యాంటీ డ్రగ్స్ కమిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు యోగ దినోత్సవం..

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు ముందస్తు యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సరస్వతి మాత చిత్ర పటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా క్రమశిక్షణతో మంచి నడవడిక నేర్చుకోవాలని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మన దేశ సంసృతి,సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సకాలంలో పంట రుణాలు చెల్లించండి..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల పరిధిలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలోని వ్యవసాయ పంట రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో బారే నాగభూషణ్,ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పుడు రెన్యువల్ చేసుకున్నా రైతులు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడు శాతం వడ్డీ రాయితీ కల్పిస్తుందని కట్టనియెడల ఈ రాయితీ వర్తించకుండా,ఏడు శాతం బదులు 13 శాతం చెల్లించవలసి ఉంటుందని అన్నారు.ఖాతాదారులు సకాలంలో రుణాలు చెల్లించకుంటే సిబిల్ స్కోర్ ద్వారా రానున్న కాలంలో ఎటువంటి బ్యాంకు రుణాలు అందయని అన్నారు.సకాలంలో బ్యాంకు రుణాలు చెల్లించి సిబిల్ స్కోర్ ను మెరుగు పరుచుకొని తిరిగి తీసుకునే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కలెక్టర్ ను కలిసి ముత్యాల సునీల్ కుమార్



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్‌కుమార్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి పుష్ప గుచ్చం అందించారు. అనంతరం సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాకు నూతనంగా కలెక్టర్‌గా వినయ్ కృష్ణారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశానన్నారు.

# రహత్‌నగర్‌లో రచ్చబండా

**ప్రజాపక్షంభీమ్‌గల్ :** కేంద్ర ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో బాగంగా బిజెపి మండల అధ్యక్షుడు ఆరే రవీంధర్ అధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గ ఇంచార్జీ మల్లికార్జున్ రెడ్డి ఆదేవాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రవీంధర అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.గిరిజనులకు ఏమైన సమస్యలు ఉంటే ఎంపి అరవింద్ దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్టీ మోర్చా మండల అధ్యక్షునిగా లింబాద్రి నాయక్‌ను ఉపాధ్యక్షునిగా రామావత్ వెంకటేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.వారికి నియామక పత్రాలను అందజేశారు.

పసుపు బోర్డు కేంద్ర కార్యలయం ప్రాంరంభోత్సవానికి జిల్లా కేంద్రానికి పస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సయ్య,సంధ్యరాజు,భూక్యా మోహన్,మహేంధర్,రామకృష్ణ,సంతోష్,లింబాద్రి,దేవేంధర తదితరులు పాల్గోన్నారు.

## సంక్లిష్టమైన వాస్కులర్ సర్జరీతో 62 ఏళ్ల వ్యక్తికి కొత్త జీవితం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తీవ్రమైన కాలి నొప్పి, వాపు,పాదంలో పుండుతో బాధపడుతున్న 62 ఏళ్ల మల్లయ్య తోట,ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ నాయకత్వంలోని వైద్య బృందం అందించిన అత్యంత సంక్లిష్టమైన వాస్కులర్ సర్జరీతో కొత్త జీవితాన్ని పొందారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రభాకర్ ఈ శుభవార్తను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య కుడి కాలి బొటనవేలికి గాయం కవావడంతో ఆసుపత్రిలో చేరారు. వ్యాధి తీవ్రతను గుర్తించిన డాక్టర్ ప్రభాకర్(సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్,ఎండి వాస్కులర్ సర్జన్,డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్) నేతృత్వంలోని అనుభవజ్ఞులైన వైద్య బృందం, ఖచ్చితమైన ప్రణాళిక,నిర్ధారణతో మేము రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించగలిగాం అని డాక్టర్ ప్రభాకర్ తెలిపారు.ఈ విజయవంతమైన శస్త్రచికిత్సకు యశోద హాస్పిటల్స్ అందించిన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు,అధునాతన సాంకేతికతలు కూడా తోడ్పడ్డాయి.అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో,మల్లయ్య త్వరగా కోలుకొని ఏప్రిల్ 10 2025న డిశ్చార్జ్ అయ్యారు.ఈ కేసు వయసు,మధుమేహంతో కూడిన తీవ్రమైన పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుందని డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు.ప్రజలు ఇలాంటి సమస్యలను ముదుగానే తెలుసుకుంటే,సరైన చికిత్సతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు.ఈ విజయవంతమైన చికిత్సలో డాక్టర్ ప్రభాకర్ తో పాటు యశోద హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

## చిన్నారులకు పలకలు,ఆట వస్తువుల పంపీణీ..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణం అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పిల్లలకు పలకలు,ఆట వస్తువులు పంపిణీ చేసిన వాసవి గ్లోబల్ పౌండేషన్,ఈ వారు మాట్లాడుతూ వాసవి బంధం గ్లోబల్ పౌండేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ఖానాపూర్ డివిజనల్ ప్రెసిడెంట్ గోలి పద్మజ,ఫౌండేషన్ సభ్యులతో కలిసి పిల్లలకు పలకులు,ఆట వస్తువులను పంపిణీ చేశారు.చిన్నారి ఈ చిన్నతనం నుండే అన్ని విషయాల్లో చురుకుగా ఉంటున్నారని,చిన్న తనం లోనే వారికి మంచి విషయాలు నేర్పించాలని,మొక్కగా ఉన్నపుడే చెట్టుకు సపోర్ట్ కడితేనే నిలువుగా చక్కగా ఎలా కనబడుతుంతో అలాగే పిల్లలకు చిన్న వయస్సు లోనే మంచి మార్గంలో నడిపే విధంగా అంగన్వాడీ లో నేర్పిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు కట్కంస్వరూప,ప్రతిభ,భార్గవి,అంగన్వాడీ టీచర్ సరళాదేవి,ఆయా అనుష తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్స్ లో ప్రవేశాల కోసం లక్కీ డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో 1వ,5వ తరగతులలో ప్రవేశాల కోసం విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జిలల్లా అధికారులతో కలిసి లక్కీ డ్రా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,వెనుకబడిన కులాల విద్యార్థులకు ప్రైవేట పాఠశాలల స్థాయిలో కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఎంపిక కాలేని విద్యార్థులు,తల్లిదండ్రులు నిరాశ చెందవద్దన్నారు.ఈ సంవత్సరం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం 1వ తరగతికి 83 దరఖాస్తులు అందగా,లక్కీ డ్రా ద్వారా 49 మందిని ఎంపిక చేయగా,5వ తరగతికి 247 దరఖాస్తులు వచ్చి,52 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.ఒక్కో తరగతికి తగినంగా ఉచిత రవాణా,వసతి,పుస్తకాలు,యూనిఫాం వంటి సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి వి.రాజేశ్వర్ గౌడ్,జిల్లా విద్యాధికారి పి.రామారావు,సహాయ సంక్షేమ అధికారి డి.లత, పర్యవేక్షకులు శ్రీదేవి,డిసిఓ ప్రశాంతి,విద్యార్థులు,తల్లిదండ్రులు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారి ఎం.ఈ.ఓ కు వినతిపత్రం

### విద్యార్థి సంఘం కార్యదర్శి పుల్లపు తులసీరామ్..

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలు బుక్స్,బ్యాగులు,యూనిఫాం అక్రమ విక్రయాలను,విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని దానితోపాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్,లేకుండా షిటర్లలో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు,అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాల పైచట్ట పరమైన చర్యలు తీసుకొని షాప్స్ ను వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.లేనిపక్షంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ బైంసా పట్టణ అధ్యక్షుడు గోవింద్,శివకుమార్,శ్రీనివాస్,పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### చందర్ రాథోడ్, బోధన్ ట్రాఫిక్ సిఐ



ప్రజాపక్షం/బోధన్‌: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి పెగడాపల్లి రోడ్డులో వాహనాల పెండింగ్ చలానాలతోపాటు నిబంధనలు పాటించని వారికి జరిమానాలు వేశామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పటించని వారిపై శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంటువ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం / నందిపేట్ :** ఈ వర్షాకాలంలో అటువ్యాధులు ప్రబలకుండా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా మలేరియా అధికారుల ఆదేశాల ప్రకారం ఈ సదస్సు జరిగింది. నీటివలన అతిసార, కలరా, టైఫాయిడ్ ఈగలు దోమలు వలన మలేరియా, డెంగ్యు, చికెన్ గున్యా వంటి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాలని డాక్టర్ ప్రవీణ్ విద్యార్థులకు సూచించారు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పారు. కార్యక్రమంలో మంజుల, పద్మావతి, భాస్కర్, జ్యోతి, ఉమారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## 22న ఉచిత కంటి చికిత్స శిబిరం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలోని పలుగుగుట్ట వద్ద ఈనెల 22న ఉచిత కంటి శిబిరం జరుగుతుందని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్త, కేదారేశ్వర ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగుతుందని వారు తెలిపారు. ప్రతి నాలుగవ ఆదివారం ఈ శిబిరం ఉంటుందని, చికిత్సకు వచ్చే వారు ఆధార్ జిరాక్స్, వాడుతున్న మందుల చీటి తీసుకురావాలన్నారు.

# నందిపేట్‌లో దాబా ఇల్లు దగ్ధం

### విలువైన వస్తువులు అగ్గి పాలు



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలోని దుర్గాదేవి మండపం సమీపంలో కోయల్కర్ లావణ్య ఇంట్లో మంటలు చెలరేగి కాలిపోయింది. విలువైన వస్తువులు అగ్గిపాలయ్యాయి. ఇంటి లోపలే గ్యాస్ సిలిండర్ ఉండదంతో పేలకుండా ప్రమాదం తప్పింది. లావణ్య కుమారుడు హేమంత్ గత మూడునెలల నుండి ఆదిలాబాద్‌లో బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. అదే ఇంట్లో పక్క గదిలో శిరీష కిరాయికి ఉంటుంది. గురువారం రాత్రి ఇంట్లోనుంచి దట్టమైన పొగలు రావడంతో వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి ఫోన్ చేయగా వారు వచ్చి మంటలు ఆర్పివేశారు. ఈ సంఘటన ఎలా జరిగిందో పోలీసులు విచారణ చేస్తున్నారు. చాలా వస్తువులు కాలిపోయాయి.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి రెవెన్యూ సదస్సు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** పెండింగులో ఉన్న భూ సమస్య లు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి తహసిల్దార్ శ్రీనివాస్ పెండింగ్ భూములకు సంబంధించిన దరఖాస్తులను తీసుకున్నారు. వీలైన సమస్యలను భూభారతిలో పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సిద్ధిరామి రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కిషన్, శివకుమార్, సత్యనారాయణ ముకుందం రెడ్డి తదితరులు ఉన్నారు.



అదే విధంగా నర్సాపూర్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో రెవెన్యూ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ మద్దూర్ మాజీ సర్పంచ్ శివకుమార్, రైతులు జగపతి, రెవెన్యూ అధికారులు ఉన్నారు.



## 50వ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన గ్రీన్ జనార్ధన్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** 50వ పుట్టిన రోజు సందర్భంగా మల్లారం అడవిలో 50 మొక్కలు నాటాడం జరిగిందని సిరివెన్నెల గ్రీన్ సొసైటీ వ్యవస్థాపకులు రావుట్ల జనార్ధన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవి జంతువులు అడవిలోనే ఉండాలని ఉద్దేశ్యంతో పండ్ల మొక్కలైన పనస, ఉసిరి, అల్ల నేరేడు మొదలైన 50 మొక్కలు నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి సంజయ్‌గౌడ్, సెక్షన్ ఆఫీసర్లు గంగారెడ్డి, కుతుబుద్దీన్, ఫారెస్ట్ సిబ్బంది బంధుమిత్రులు పాల్గొన్నారు. అంతకుముందు కర్బూజాను కేక్‌గా కోసి పుట్టిన రోజు వేడుకలు బంధుమిత్రుల సమక్షంలో చేసుకోవటం జరిగింది.

# డ్రైవింగ్ చేస్తు మైనర్ పట్టుబడితే వాహన యజమానికి జైలుశిక్ష

-ఆర్టీఓ వివేకానంద రెడ్డి

**ప్రజాపక్షం- భీమ్‌గల్:** ప్రతి ఒక్క వాహనధారులు తమ వాహనాలకు ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆర్టీవో వివేకానంద రెడ్డి సూచించారు.శుక్రవారం రోజున మండలంలోని బడాభీమ్‌గల్‌లో ఆయన ఆకస్మిక తనిఖీలు చెపట్టారు.ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని మూడు ట్రాక్టర్లు,ఒక టిప్పర్‌ను సీజ్ చెసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు పలు సూచనలు చేశారు ఇన్సూరెన్ లేక మొదటి సారి పట్టుబడినట్లయితే రెండువేల జరిమాన,రెండవ సారి పట్టుబడితే నాలుగువేల జరిమానాతో పాటు మూడు నెలల జైలుశిక్ష.

మైనర్ డ్రైవింగ్ చేస్తు పట్టుబడితే వాహనం ఎవరి పేరుపై ఉంటుందో వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు ఒక సంవత్సరం పాటు వాహనం రిజిస్ట్రేషన్ రద్దు.అలాగే డ్రైవింగ్ చేసిన మైనర్ పై జువైనల్ కోర్టులో కేసు వేయడం, అతనికి ఇరవై ఐదు సంవత్సరాలు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అని సూచించారు.ప్రతి ఒక్కరు తగిన పత్రాలు కలిగి ఉండాలని ఆర్టీవో వివేకానంద రెడ్డి తెలిపారు.

# రాజేశ్వరరావుకు కెసిఆర్ ఆశీస్సులు

**ప్రజాపక్షం/గజ్వేల్:** బిఆర్ఎస్ నాయకులు, సిద్దిపేట జిల్లా హరితసేన అధ్యక్షులు చెప్యాల రాజేశ్వరరావు తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు, జాగృతి చైర్మన్ ఎమ్మెల్సీ కవిత ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారికి ఆయన పూల మొక్కలు, మిఠాయి అందజేశారు. అనంతరం రాజేశ్వరరావును మాజీ సీఎం కెసిఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జాగృతి అధ్యక్షులు ఎమ్మెల్సీ కవిత తదితరులు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# కేసీఆర్‌వి స్కీమ్‌లు - రేవంత్‌వి స్కాములు

-సిఎంకు నమ్మిన బంటు ఫహీం మరో నహీం

బీజేపీ కాంగ్రెస్ నేతలు కలిసి దోచుకుంటున్నారు

బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా వంటి పథకాలు అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి సిఎం కేసీఆర్ వి ట్రిపుల్ ఆర్ స్కీమ్‌లని బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అభివర్ణించారు. మహానగరంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం సిఎం రేవంత్‌రెడ్డివి ట్రిపుల్ ఆర్ స్కాములని ఆరోపించారు. కాంగ్రెస్ ధనదాహానికి తెలంగాణ కుంభకోణాల మాయంగా మారిందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ఆయన సోదరులు, ఆర్థిక నేరస్తుడు మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి తన తాబేదారు ఫహీంల ద్వారా దోపిడీకి పాల్పడుతూ రాహుల్‌గాంధీ డబ్బు మూటలు మోస్తున్న ట్రిపుల్ ఆర్ స్కాములకు కాంగ్రెస్ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా మారారని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ తీరు దొంగే దొంగా దొంగా అని అరిచినట్టుందని తన స్కాముల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు దేశానికే అన్నం పెట్టే కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తున్నారని జీవన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. అధికారం అండతో సిఎం బ్రదర్స్, రంజిత్‌రెడ్డి, ఫహీం ఖురేషీలు రెచ్చిపోతున్నారని, వారే అన్ని స్కామ్‌ల సూత్రదారులు, పాత్రదారులని ఆరోపించారు. సిఎంకు నమ్మిన బంటు ఫహీం మరో నహీం అని, సిఎం అండతో దోచుకుంటున్న చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ఆగడాలకు అంతే లేకుండా పోయిందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అవినీతి భాగోతాలను రోజుకోకటి బయట పెడుతాం. ఈ రోజు నేను బయట పెడుతున్నది రూ.10 వేల కోట్ల లియోనియా రిసార్ట్ ల్యాండ్ స్కామ్ చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి అక్రమాల వ్యాపారి, రాజకీయ వ్యభిచారిగా మారి భూకబ్జాలలో ఘనపాటిగా నిలిచారని మండిపడ్డారు. కబ్జా చేసిన భూములు తనఖా పెట్టి బ్యాంకుల నుంచి వేల కోట్లు రుణాలుగా పొందటం రంజిత్‌రెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. బ్యాంకులకు టోకరా వేయటంలో మొనగాడు, మోసగాళ్లకే మోసగాడు, అభినవన తెలంగాణ నీరవ్‌మోడీ ఈ రంజిత్‌రెడ్డి అన్నారు. 5 వేల కోట్ల రూపాయల పైబడి విలువ చేసే భూములు కనిపిస్తే చాలు, కబ్జా చేయడానికి అది ఏ సెంటరైనా రంజిత్‌రెడ్డి ఎంటరవుతారని తెలిపారు. రంజిత్‌రెడ్డి ఒక పెద్ద వైట్ కలర్ అఫెండర్ అతడు పుట్టుకతోనే అవినీతి అక్రమాలకు పౌండర్ అని జీవన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రంజిత్‌రెడ్డి దోపిడీకి షామీర్‌పేట్ లియోనియా రిసార్ట్ ల్యాండ్ స్కామ్ ఒక ఉదాహరణ అని అన్నారు. లియోనియా హోలిస్టిక్ డెస్టినేషన్ షామీర్‌పేట్‌లో ఒక ప్రముఖ రిసార్ట్, హోటల్, కన్వెన్షన్ సెంటర్ వినోద సౌకర్యాల సముదాయం ఇది. లియోనియా రిసార్ట్ సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 50 లక్షల స్క్వేర్ ఫీట్స్ ఉంటుంది.202021 సమయంలో రిసార్ట్ ఆర్థిక ఇబ్బందులు, రుణాల డిఫాల్ట్‌ల కారణంగా ఎన్‌సిఎల్‌టి ద్వారా ఇన్సాల్వెన్సీ ప్రోసీడింగ్స్ స్టార్ట్ చేసింది. ఇదే సమయంలో 202324లో ఎన్‌సీఎల్‌టీ పర్యవేక్షణలో రిసార్ట్ ఆస్తులు వేలం ద్వారా విక్రయించారు. సరిగ్గా ఇక్కడే కాంగ్రెస్ అరాచక ముఠా రంగ ప్రవేశం చేసిందని జీవన్‌రెడ్డి వివరించారు. ఈ డీల్‌లో చేవెళ్ల మాజీ ఎంపి రంజిత్‌రెడ్డికి 50 శాతం వాటా ఉందన్నారు. దాదాపు పది బ్యాంకులకు టోపీ పెట్టిన రంజిత్‌రెడ్డి అదే బ్యాంకుల నుంచి మళ్లీ రుణాలు పొందే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించి సిబిఐ, ఐటి ఈడీ దర్యాప్తు చేయించాలని కోరారు. సిఎం రేవంత్‌రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే లియోనియా రిసార్ట్ స్కామ్‌పై విచారణకు ఆదేశించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో మన్నె గోవర్ధన్‌రెడ్డి, కె. వాసుదేవారెడ్డి, పల్లె రవి కుమార్, రవినాయక్ పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధితో పాటు పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలి

**ప్రజాపక్షం- భీమ్‌గల్:** మండలంలోని చేంగల గ్రామానికిచ చేందిన మోతె తిరుపతి హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ విశ్వ విద్యాలయం నుండి రసాయన శాస్త్రంలో పిహెడి పట్టా పోందారు.శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయం డైరెక్టర్ డా,సాత్విక రెడ్డి పట్టాను అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతు ప్రోఫెసర్ మం.రవీంధర్ పర్యవేక్షనలో డిజైన్ సింథసిస్ అండ్ మాలిక్యూలర్ డాకింగ్ ఆఫ్ నోవెల్ 7 అజా ఇండోలే డేరివేటివ్స్ అఫ్ ఏంటి క్యాన్సర్ ఏజెంట్స్ అనే అంశంపై పరిశోధన చేయడంతో డాక్టరెట లభించిందన్నారు.తమ గ్రామానికి చెందిన వ్యక్తికి డాక్టరేట పట్టా రావడంతో గ్రామస్తులు అబినందిం

## ఐదువేల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం- భీమ్‌గల్:** మండలంలోని దేవక్కపేట్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బెస్తపు నరేష్ తీవ్ర ఆనారోగ్య కారణంతో మరణించడంతో వారికి కుంటుభానికి బరోసానిస్తు బాల్కోండ నియోజకవర్గ బాద్యుడు ముత్యాల సునీల్‌రెడ్డితనవంతుగా వారి కుంటుబానికి ఐదువేల రూపాయలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకలు అందజేశారు.ఆర్థిక సహాయాన్ని అందజేసిన వారిలో కాంగ్రెస పార్టీ నాయకులు అరికెళ్ళ సాయిలు,మాలావత్ శ్రావణ్,మాలావత అజయ్,బోట్ల నర్సయ్య,రవీంధర్,మోహన్ ,తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో రాయితీ

ఉత్తర్వులు వెలువరించిన డీఈఓ అశోక్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కల్పిస్తూ డీఈఓ అశోక్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 202526 విద్యా సంవత్సరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు 50 శాతం రాయితీ కల్పించాలన్నారు. ఈ మేరకు టియుడబ్ల్యుజె, టిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాధికారికి వినతిపత్రాలు అందించామని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమా న్యాలు ఈ రాయితీ కల్పించాలని కోరారు.

## ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం-భీమ్‌గల్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో సర్వతి విగ్రమం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా మండల విద్యాధికారి డి.స్వామి హజరయ్యారు.ఈ సందర్భగా స్వామి మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాను అందించడం జరుగుతుందన్నారు.ఇంగ్లీష్ మీడియం భోదిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పర్స అనంతరావ్,పాఠశాల ప్రధానోపాధ్యయుడు సత్య రమేష్, సిబ్బంది లింబాద్రి,వాసుదేవ్,అశోక్,మహేష్,రాధిఆ తదితరలు హజరయ్యారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి మేళ

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రం లోని కూరగాయల మార్కెట్లో అంగన్వాడి మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ హేమా భార్గవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆయా గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సూపర్వైజర్లు కవిత, సరళ కుమారి, లక్ష్మీనరసమ్మ ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.